



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 248 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 15 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 248 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 15 MAY 2025 PRICE : 5/- RS


Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur






# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 248 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 15 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 248 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 15 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి

- తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు
- విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- తాను ఉదయం పూట కేవలం ఆమ్లెట్ మాత్రమే తింటానని వెల్లడి
- ప్రొటీన్ ఫుడ్ కు ప్రాధాన్యత పెరుగుతోందని వివరణ



పెన్ పవర్ డెస్క్: ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్ ఏఐ కాంక్లేవ్‌కు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికం. నా ఆలోచన ఒకటే. మనం బాగుంటేనే చాలదు.. తిరిగి సమాజానికి ఇవ్వాలి" అని చంద్రబాబు అన్నారు.

**తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు**

దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు బియ్యం అందుబాటులోకి వచ్చాయని, అంతకుముందు చాలా ప్రాంతాల్లో ప్రజలు జొన్నలు, రాగులు వంటి వాటినే ప్రధాన ఆహారంగా తీసుకునేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆహారపు అలవాట్లు కూడా గణనీయంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్ లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆసక్తికర అంశాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, చంద్రబాబు నాటి పరిస్థితులను వివరించారు. "కొన్ని ప్రాంతాల్లో రాగి, మరికొన్ని ప్రాంతాల్లో జొన్నలు తినేవాళ్ళు. కానీ, మన నాయకుడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయ్యాక రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడంతో అందరికీ అన్నం తినే అవకాశం లభించింది. కరవు ప్రాంతాల్లో కూడా అప్పుడప్పుడే అన్నం తినడం ప్రారంభించారు" అని ఆయన తెలిపారు. అయితే, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, బియ్యం అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "మనిషి

వివరాలు 7లో..

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- ప్రజాప్రభుత్వంలో పెద్దఎత్తున తరలివస్తున్న పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు
- ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ

వివరాలు 7లో..

## గాజాలో దారుణం
### వైమానిక దాడిలో 48 మంది పౌరుల మృతి

- ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, భారీ ప్రాణ నష్టం
- మృతుల్లో 22 మంది చిన్నారులు
- గాజాలో యుద్ధం ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసా గుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై

వివరాలు 7లో..

## వైసీపీకి మరో భారీ షాక్.. కడప మేయర్ పదవి నుంచి తొలగింపు

- ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు
- వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు
- అవినీతి ఆరోపణల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు



పెన్ పవర్ డెస్క్:ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు

వివరాలు 7లో..

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ



పెన్ పవర్ డెస్క్:భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన

వివరాలు 7లో..

## మాచర్ల మున్సిపాలిటీ ఛైర్మన్ గా తురకా కిశోర్ ను తొలగించిన కూటమి ప్రభుత్వం

- మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్ పదవి నుంచి తొలగింపు
- 15 కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాని కారణంగా చర్యలు
- ఏపీ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 16(1)(కె) ఉల్లంఘనగా నిర్ధారణ
- మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- తురకా కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడి



పెన్ పవర్ డెస్క్:పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్‌ను ఏపీలోని కూటమి ప్రభుత్వం పదవి నుంచి తొలగిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. వరుసగా 15 కౌన్సిల్ సమావేశాలకు అతడు గైర్హాజరు కావడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.మున్సిపల్ పరిపాలనలో ఛైర్మన్ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం,

వివరాలు 7లో..

## సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!
### భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ

- సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్
- జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన
- ఈ విషయంపై చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ



పెన్ పవర్ డెస్క్:సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం,

వివరాలు 7లో..

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు.. కడప జిల్లాలో తీవ్ర విషాదం

- బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లెలో ఘోరం
- వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన బాలురు
- నలుగురి మృతదేహాలను వెలికి తీసిన గజ ఈతగాళ్లు
- మరో మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు



పెన్ పవర్ డెస్క్:వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది విషాదం.

వివరాలు 7లో..

## భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం



పెన్ పవర్ డెస్క్:భూగోళం భవిష్యత్తుపై జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయ పరిశోధకులు ఆందోళనకరమైన విషయాలను వెల్లడించారు. సుమారు ఒక బిలియన్ (వంద కోట్ల) సంవత్సరాల తరువాత భూమిపై ప్రాణవాయువు అదృశ్యమవుతుందని, తద్వారా ప్రస్తుతం ఉన్న జీవరాశి మనుగడ అసాధ్యంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు. నాసా కు చెందిన గ్రహ నమూనాలను ఉపయోగించి చేసిన ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్ 'నేచర్ జియోసైన్స్' లో 'ది ఫ్యూచర్ లైఫ్‌స్పాన్ ఆఫ్ ఎర్త్స్ ఆక్సిజనరేటెడ్ అట్మాస్ఫియర్'

వివరాలు 7లో..

- మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం
- జీవరాశి మనుగడ అసాధ్యం
- వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా మారనున్న సూర్యుడు


## శత్రు డ్రోన్లకు చెక్! 'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

- స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు
- డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఛేదించనున్న భార్గవాస్త్ర



పెన్ పవర్ డెస్క్: దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్)

వివరాలు 7లో..






## ఎం.బండపల్లిలో ఓం శక్తి విన్యాసాలతో
# గంగమ్మ నిమజ్జనం

**పూతలపట్టు /పెన్ పవర్/మే 14 :** పూతలపట్టు మండలం ఎం బండపల్లిలో బుధవారం ఓం శక్తి విన్యాసాలతో గంగమ్మ తల్లి నిమజ్జనం జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం శక్తి విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఓం శక్తి భక్తులు ట్రాక్టర్లను లాగడం క్రేన్లపై విన్యాసాలు చేయడం. పెద్ద పెద్ద సూలాలను నోటిపై. వీపున గుచ్చుకొని భక్తిశ్రద్ధలతో విన్యాసాలు చేయడం భక్తులందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజలు ఓం శక్తి మాలలు వేసిన శక్తి దగ్గర ఆశీర్వాదాలు తీసుకున్నారు. కనివిని ఎరుగని రీతిలో గంగమ్మ నిమజ్జనంనిర్వహించారు. భక్తులందరికీ కార్యనిర్వహకులు మజ్జిగ పంపిణీ చేశారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పూతలపట్టు పోలీసులు చర్యలు చేపట్టారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# త్రాగునీళ్లు మహాప్రభో

## పంచాయతీ అధికారులు ఎక్కడ??
## పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్‌గారు.. ఉన్నారా లేరా




**దొరవారిసత్రం, పెన్ పవర్, ప్రతినిధి,మే 14 :** తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం పూలతోట గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి అనే గొట్టాం గ్రామంలో ప్రజలు చాలా ఆందోళనకరంగా బాధపడుతున్నారు మా గ్రామంలో త్రాగేదానికి నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము ఇంటి దగ్గర ఉన్న బావిలో వాడుకునే దానికి పనికొస్తాయి ఆ బావిలో చాలా విధమైన పాసి పట్టి పోయిన బావిలో నుంచి నీళ్లు తాగే దానికి చాలా ఇబ్బందికరంగా బాధపడుతున్నాము మాకు వాటర్ లైన్ ఉంది దానికి ట్రాన్స్ఫర్ లేదు మా ట్రాన్స్ఫర్ ను ఎత్తుకొని పోయి పక్క విలేజ్లో పెట్టేశారు మాకు వాటర్ కి ఇబ్బంది పడుతుండగా మేము అడిగితే ట్రాన్స్ఫారం రాలేదు వస్తే పెడతా అనే గత ఐదు ఆరు నెలలుగా చెబుతూనే ఉన్నారు లైన్మెన్ కి చెప్పాను జేఎల్ఎం కి చెప్పాము వారు మాకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు మాకు ఇప్పుడు తాగే దానికి నీళ్లు చాలా ఇబ్బందికరంగా ఉంది కాబట్టి అతి త్వరలో ట్రాన్స్ఫారం అందుబాటు చేయవలసిందిగా కోరుచున్నాము ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్ వారిని పంచాయతీ కార్యదర్శిని స్పందించవలసిందిగా కోరుచున్నారు.

# స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా వైద్య సేవలు

## – టిటిడి ఛైర్మెన్ బి.ఆర్.నాయుడు




**తిరుపతి పెన్ పవర్ మే 14 :** తిరుపతి స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా వైద్యసేవలు అందిస్తామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీ ఆర్ నాయుడు తెలిపారు. టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు అధ్యక్షతన స్విమ్స్ సమావేశ మందిరంలో బుధవారం గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ స్విమ్స్ లో మరింత ఉన్నతంగా సేవలు అందించేందుకు గత మూడు నెలల నుండి మాజీ టిటిడి ఈవో శ్రీ ఐవి సుబ్బరావు అధ్యక్షతన వేసిన ప్రత్యేక ఎక్స్ ఫర్ట్ కమిటీ అధ్యయనం చేసి నివేదికను సమర్పించిందన్నారు. ఈ నివేదికలో మౌళిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు, మరింత ఉన్నతంగా వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణుల సేవలు, నిధుల సేకరణ తదితర అంశాలపై నివేదిక సమర్పించిందన్నారు. ఎక్స్ ఫర్ట్ కమిటీ నివేదికపై టిటిడి బోర్డులో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. స్విమ్స్ అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇస్తున్న ఎక్స్ ఫర్ట్ కమిటీ ఛైర్మెన్ డా. ఐ.వి. సుబ్బారావు, ఇతర సభ్యులను టిటిడి ఛైర్మెన్ కోరారు. ఈ సందర్భంగా టిటిడి ఈవో జె.శ్యామల రావు మాట్లాడుతూ, స్విమ్స్ చాలా ప్రతిష్టాకమైనదని, 2021లో టిటిడిలోకి స్విమ్స్‌ను అప్పగించారని, స్విమ్స్ కి టిటిడి నుండి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, సంవత్సరానికి రూ. 60 కోట్ల గ్రాంట్ తో పాటు ఎంప్లాయ్ హెల్త్ స్కీం, ప్రాణదాన ట్రస్ట్ , వివిధ రకాల ట్రస్ట్ ల ద్వారా సుమారు రూ.100 కోట్లుకు పైగా సపోర్ట్ చేస్తున్నామని అన్నారు. స్విమ్స్ అనేది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్థాపించ బడిందని, సంవత్సరానికి 18,000 సర్జరీలు, దాదాపు 4. 50 లక్షలుకు పైగా ఔట్ పేసెంట్లు, 47 వేల ఇన్ పేసెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని, ఇందులో పేదలే అత్యధికంగా ఉన్నారని తెలిపారు. స్విమ్స్ లో భవిష్యత్ తరాలకు సరిపడేలా ప్లాన్ ప్రకారం నూతన భవనాల నిర్మాణాలు జరుగు తున్నాయని, అంకాలజీ , చిన్న పిల్లల హెల్త్ కోసం నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు, అంకాలజీని లెవన్ వన్ సెక్టార్ గా తీసుకెళ్లేందుకు , స్విమ్స్ లో ఫ్యాకల్టీ సమస్య, మానవ వనరులు, మౌళిక సదుపాయాల కల్పన, నిర్మాణాలు, నిధుల సమీకరణ, స్వచ్ఛంగా వచ్చే నిపుణులైన వైద్యుల సేవలు తదితర అంశాలు, సమస్యల పరిష్కారం కేసం ఎక్స్ ఫర్ట్ కమిటీ వేశారని, ఈ కమిటీ ఇచ్చిన నివేదికపై జనరల్ కౌన్సిల్ చర్చించామన్నారు. అంతకుముందు టిటిడికి అను బంధంగా ఉన్న స్విమ్స్ లోని అత్యాధునిక వైద్య పరికరాలతో నిర్మితమవుతున్న క్యాన్సర్ భవనాన్ని టిటిడి ఛైర్మెన్ పరిశీలించారు. 391 పడకలు గల నూతన క్యాన్సర్ భవనాన్ని, అందులోని 5 ఆపరేషన్ థియేటర్లను, పరిక రాలను పరిశీలించారు. స్విమ్స్ కార్డియో తరువాయి 4లో..

## అయిదుగురు బాలురు మృతిపై
## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత



**అమరావతి పెన్ పవర్ మే 14 :** ఈత కోసం చెరువులు దిగి అయిదు గురు బాలురు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లెలో చెరువులో ఈతకు దిగి తరుణ్, చరణ్, పార్థు, హర్ష, దీక్షిత్, తరుణ్ యాదవ్ మృత్యువాతపడడంపై మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సెలవులకు వచ్చిన బాలురు ఇలా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి సానుభూతి వ్యక్తంచేశారు. బాలుర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. బాధిత కుటుంబా లకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులు కావడంతో, విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను చెరువులు, నీటి గుంతలు, నదులు, ఇతర నీటి ప్రవాహాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని మంత్రి సవిత సూచించారు.

# గంగమ్మ తల్లి అందరినీ చల్లగా చూడమ్మా

## – మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీ కాళహస్తి/పెన్ పవర్/ప్రతినిధి/ మే 14 :** శ్రీకాళహస్తి పట్టణం,బి.పి.అగ్రహారం గంగమ్మ జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీని వాసులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ,గంగమ్మ తల్లి ఆశీస్సులు శ్రీకాళహస్తి ప్రజ లందరిపై ఉండాలని అలాగే శ్రీకాళహస్తి చరిత్రలో మొట్టమొదటిసారిగా మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు ఇవ్వడం మొదలుపెట్టాము అన్నారు. అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ద్వారా అనునిత్యం శ్రమించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి,ఆర్కాట్ శంకర్,మున్నా రాయల్, లక్ష్మీపతి రెడ్డి, సెన్నీర్ కుప్పం శేఖర్, సుబ్రమణ్యం, జై కృష్ణ రెడ్డి, వెంకట మునిరెడ్డి, కందయ్యా ,నాగేందర్ రెడ్డి,హరి ప్రసాద్, నాగార్జున్ గౌడ్, రవితేజ గౌడ్,జ్ఞాన ప్రసాద్, అభినయ్,మోహన్, ముని రామ్,ఉత్తరాజి శరవణ కుమార్, సిరాజ్ భాష,పులి రామచంద్ర, పెరుమాళ్ చౌదరి, జీవీకేరెడ్డి, కార్తీక్యాదవ్, మహమ్మద్, యాకూబ్, సురేష్, శ్యామ్తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ భవిష్యత్తుకు అవసరం : కలెక్టర్



**తిరుపతి పెన్ పవర్ మే 14 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC), ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు ఏపియస్‌యస్‌డిసి కోఆర్డినేటర్స్‌కి డిజిటల్ భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి NASSCOM ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్‌తో కలిసి అద్భుతమైన కార్యక్రమాలను Dr.S. వెంకటేశ్వర్, ఐఏఎస్, కలెక్టర్ తిరుపతి జిల్లా శిక్షణ పొందిన యువతకు బ్యాడ్జెస్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఏపీ ఎస్ ఎస్‌డిసి, వారి ఆధ్వర్యంలో Dr.యస్ వెంకటేశ్వర్ గారు , ఐఏఎస్, కలెక్టర్, తిరుపతి జిల్లా మరియు Dr. ఐ వి సుబ్బారావు, ఐ.ఏ.యస్ (Rtd), నీతి అయోగ్ గౌరవ సలహాదారు ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్మెంట్, అధ్యక్షతన 30 మంది విద్యార్థులకు NASSCOM అంబసిడార్ బ్యాడ్జెస్ ప్రదానం చేయటం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో తిరుపతి జిల్లా డిగ్రీ కాలేజీ, వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఏ పి యస్ యస్ డి సి కోఆర్డినేటర్స్ Nasscom–అకాడెమియా అనుసంధానం, ఫీచర్ స్కిల్స్ ప్రోగ్రామ్‌లు, మరియు రాబోయే మూడేళ్ల మాన్పవర్ అవసరాలు వంటి ముఖ్యాంశాలపై చర్చించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో ప్రధానంగా ఏ పియస్‌యస్‌డిసి మరియు NASSCOM ఫీచర్ స్కిల్స్ ఆన్లైన్ ఏఐ కోర్సెస్ అవకాశాలు–విద్యార్థులకు అనుభవాన్ని అందించడానికి మార్గదర్శకత్వం. రాబోయే 3 సంవత్సరాల మాన్పవర్ అవసరాలు–కంపెనీలు భవిష్యత్తులో ఏ విధమైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను కోరుకుంటున్నాయో వివరించడం. ఉద్యోగ అవకాశాలు & పరిశ్రమ అవసరాలు–యువతకు వృత్తిపరమైన అవకాశాలను వివరించడం జరిగింది. ఈ NASSCOM ఫీచర్ స్కిల్స్ ద్వారా విద్యార్థులు ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ అవసరాలను అర్థం చేసుకోవడానికి తరువాయి 4లో..

# అక్రమ వ్యాపారులకు వరంగా మారినరేషన్ బియ్యం



**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, మే 14 :** ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా దారులకు వరంగా మారింది. తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండలం లోని పలు గ్రామాల నుండి సేకరించిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తంతు గత మూడేళ్లుగా కొనసాగుతోంది. సూళ్లూరు పేటకు చెందిన ఓ అక్రమ వ్యాపారి మండలంలోని పలు గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకొని, వారి ద్వారా బియ్యం పేదల నుండి సేకరించి ఆటోల్లో తరలించకపోతున్నారు. బుధవారం రావులపాడు గ్రామంలో నుండి పట్టపగలే రేషన్ బియ్యాన్ని తరలించక పోతున్నారు. అక్రమ వ్యాపారం సజావుగా సాగడానికి ప్రభుత్వపరంగా పలు శాఖ అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో యదేచ్ఛగా పెళ్ళకూరు మండలం నుండి ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిపోతోంది. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపి కట్టడి చేయాల్సిన అధికారులు ఎందుకు పట్టించుకోకపోవడం లేదని పలు విమర్శలు ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక అక్రమ వ్యాపారాలను కట్టడి చేస్తూ, సూత్రధారులను పట్టుకొని చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజల అభిప్రాయంగా ఉంది.

# మద్యం అనర్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించండి

## – జిల్లా స్థాయి కేర్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి




**వైయస్సార్ జిల్లా, పెన్ పవర్ మే 14 :** మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా శ్రీధర్ చెరుకూరి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో కేర్ (కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్) కార్యక్రమం పై జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఆల్కహాల్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజ లకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కేర్ కమిటీ ఏర్పాట యిందన్నారు. ప్రతి మద్యపాన వినియోగదారు నికి వాటి వలన కలిగే అనారోగ్య సమస్యలను తెలియజేసే విధంగా మద్యం షాపుల్లో పంప్లేట్లు అందజేయాలని అధికారు లకు సూచించారు. బాధ్యతాయుతమైన మద్య పాన వినియోగంపై అవగాహన సదస్సులు, చర్చా గోష్టులు,మాబ్లు, ప్రదర్శనలు, మద్య పానం లేని జీవిత ప్రయోజనాలను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ సంబంధిత చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. మైనర్లకు మద్యం విక్రయిస్తే మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. ఆస్పత్రులలో ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యల పై జిల్లా ఆరోగ్యశాఖ అవగాహన సెమినార్లు నిర్వహించాల న్నారు. డి అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ తో పాటు వారిలో మార్పు తేవాలన్నారు.పాఠశాల కళాశాలలో ఆల్కహాల్ వ్యతిరేక అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. యువతలో ఆల్కహాల్ దుష్ప్రభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వెనుకబడిన వర్గాల్లో పద్యపాన వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు యువత లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విదంగా కృషి చేయాలన్నారు. ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మద్యపాన వినియోగం వల్ల కలిగే అనారోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని అన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా కమిట్మెంట్‌తో అధికారులు పనిచేయాలన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యువతలో మద్యపాన వినియోగంపై కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు కేర్ కమిటీ సభ్యుల సూచించిన సలహాలు తీసుకొని మద్యపాన వినియోగంపై గట్టి చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషాద్దీన్, జిల్లా విద్యా ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డా.హిమాదేవి, సూపర్డెంట్ ఆఫ్ సైక్రియాటిస్ట్ డా.వెంకట రాముడు,జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమున, మనబంధు ఫౌండేషన్ శివారెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రామచంద్రారెడ్డి,ఎక్సైజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవం

## – అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి శ్రమించిన అందరికీ హృదయపూర్వక అభినందనలు
## – మంత్రి నియోజకవర్గ ఇన్ఛార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం పెన్ పవర్ మే 14 :** ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్‌లో భక్తిశ్రద్ధలతో, విశేషమైన భౌతిక నిర్మాణ శైలి తో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయం బుధవారం ఘనంగా ప్రారంభించబడింది. అనేకమంది భక్తులు మరియు స్థానిక ప్రజలు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనాన్ని పొందారు. ఆలయ కమిటీ వారి ఆహ్వాన మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై, అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల ఆధ్వర్యంలో హెూమాలు, అభిషేకాలు, అర్చనలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఈ దేవాలయం ధర్మవరం వాసులకు ఆధ్యాత్మికశాంతి, సామూహిక ఐక్యతకు కేంద్రబిందువుగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఇటువంటి పవిత్ర ఆలయ నిర్మాణానికి శ్రమించిన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. అనంతరం అన్నదాన తరువాయి 4లో..

## శ్రీకాళహస్తి ఆలయంలో 'మాతృదేవోభవ' కేంద్రం ప్రారంభం



**శ్రీ కాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 14 :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో భక్తుల కోసం 'మాతృదేవోభవ' పేరిట బుధవారం నూతన గదులను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ప్రత్యేకంగా చిన్న పిల్లలతో ఆలయానికి వచ్చే మహిళా భక్తులు తమ శిశువులకు ఆహారం అందించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. శుభ్రత, సౌకర్యాల పరంగా నాణ్యతతో ఈ గదులు ప్రత్యేకంగా రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. దీనిపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 16,750 మంది హాజరు

**తిరుపతి పెన్ పవర్ మే 14 :** ఇంటర్మీడియేట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు-మొదటి సంవత్సరం మ్యాథమాటిక్స్ పేపర్-IA, బాటనీ పేపర్ -I, సివిక్స్ పేపర్ -I మరియు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు 16,256 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆర్ఐఓ తెలిపారు. జిల్లాలో నేడు జరుగుతున్న ఇంటర్మీడియేట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు బుధవారం ఉదయం ప్రశాంతంగా జరిగాయని, ఈ రోజు జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 16,256 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్.ఐ.ఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 64 జనరల్, 12 ఒకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం మ్యాథమాటిక్స్ పేపర్-IA, బాటనీ పేపర్-I, సివిక్స్ పేపర్-I మరియు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలు జరిగింది. ఈ పరీక్షకు జనరల్ 16,751 మంది, ఒకేషనల్లో 228 మంది మొత్తం 16,979 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 704, ఒకేషనల్లో 19 మంది, మొత్తం 723 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్.ఐ. ఓ ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రీకాళహస్తి పట్టువస్త్రాల అందజేత



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 14 :** ఊరందూరులో శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరపున ఈవో బాపిరెడ్డి, బొజ్జల సురేశ్ రెడ్డి దంపతులు మంగళవారం పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, లక్ష్మయ్య, రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయం వద్ద జనసేన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 14 :** జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ సిందూర్ ద్వారా విజయం సాధించిన సైనికులకు, దేశ నాయకత్వానికి దైవ బలం ఉండాలని ప్రార్థిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన జనసేన పార్టీ తాడేపల్లి గూడెం నియోజకవర్గం శాసన సభ్యులు బోలిశెట్టి. శ్రీనివాస్ గారికి శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ శివకుమార్ కావలి, తోట్టంబెడు మండల ఇంచార్జి పేట చంద్రశేఖర్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి,జనసేన నాయకులు మరియు వీరామహిళలు స్వాగతం పలికారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు కిట్లు పంపిణీ

నంద్యాల, పెన్ పవర్ మే 14 : వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి ఎం.ఎస్.వి.రాజు, శిక్షకులు, క్యాంపు కోచ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా 8 సం.ల నుండి 14 సం.ల చిన్నారులకు ఉచితంగా శిక్షణను ఇచ్చి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు గాను క్రీడా శిక్షణ శిబిరాలకు వాలీబాల్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్, బాల్ బ్యాట్మెంటన్, యోగ, టైక్వాండో, బాక్సింగ్, కబడి, కోకో, ఆర్చరీ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి శిక్షణా శిబిరానికి 5 వేల విలువ గల క్రీడా కిట్లు, క్యాంపు ఇంఛార్జి కు గౌరవ వేతనం 1500ల రూపాయలు, క్యాంపు నిర్వహణ నిమిత్తం 500 రూపాయలు మొత్తంగా 50 క్రీడా శిక్షణ శిబిరాలకు రూ.3.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ శిక్షణా శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో శిక్షణ తీసుకోవాల్సిన ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు క్రీడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా వైద్య సేవలు





**(3వ పేజీ తరువాయి)** థొరాసిక్ విభాగంలో శస్త్ర విభాగంలో చికిత్స పొందుతున్న కర్నూలు జిల్లా మంత్రాలయంకు చెందిన అన్నాభాయ్ (24 సంవత్సరాలు), ప్రకాశం జిల్లా రామాయపాలెం గ్రామానికి చెందిన బి. బన్సికా (2 సంవత్సరాలు) ఆరోగ్యం, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా కలిగిరి, కడప జిల్లా ఓబుళవారిపల్లి, చిత్తూరు జిల్లా పాలసముద్రం, తిరుపతి జిల్లా కాళహస్తి ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ రకాల రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఫర్ట్ కమిటీ ఛైర్మన్ డా.ఐ.వి.సుబ్బారావు, సభ్యులు డా. జెఎస్ఎన్ మూర్తి, శ్రీ తేజోమూర్తుల రామోజీ, డా. చెన్నంశెట్టి విజయ్ కుమార్, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ ఎన్. సదాశివరావు, జేఈవో వి. వీరబ్రహ్మాం, సీఈ సత్యనారాయణ హాజరుకాగా వర్చువల్‌గా హెల్త్ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు, టిటిడి బోర్డు మెంబర్ సుచిత్రా ఎల్లా, ఎండోమెంట్ సెక్రటరీ వినయ్ చంద్ తదితరులు హాజరయ్యారు.






## రేణిగుంట బిసి హాస్టల్ విద్యార్థికి ప్రభుత్వ సన్మానం




**రేణిగుంట/పెన్ పవర్/మే 14 :** ఏప్రిల్ నెలలో విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రేణిగుంట బి సి హాస్టల్ కి చెందిన విద్యార్థి కె వెంకటేష్ చదువులో రాణించి, తన ప్రతిభతో సత్తాచాటి 600 మార్కులకు 559 మార్కులు సాధించి తిరుపతి జిల్లా బిసి సంక్షేమ వసతి గృహాల పదవ తరగతి ఫలితాలలో బాలుర విభాగంలో అగ్ర బాగాన నిలిచాడు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బి సి సంక్షేమ శాఖ అన్ని జిల్లాలలో అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానం కైవసం చేసుకున్న బాలుర విభాగం నుంచి ఒకరిని, బాలికల విభాగం నుంచి ఒకరిని ఎంపిక చేసి వారికి గురువారం విజయవాడ లోని తమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ బి సి సంక్షేమ శాఖా మాత్యులు సవిత మరియు రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు ఉత్తమ ప్రతిభ కనబరచిన జిల్లాల్లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వం తరపున జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రంతో సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆయా వసతి గృహ సంక్షేమ అధికారులు, డివిజనల్, జిల్లా బి సి సంక్షేమ అధికారులు హాజరు కావలెనని రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి ఆహ్వానం అందినట్లు, రేణిగుంట బిసి వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు సంభందించి గత నెలలో తిరుపతి జిల్లా కలెక్టర్ యస్ వెంకటేశ్వర్ రేణిగుంట హాస్టల్ విద్యార్థి కె.వెంకటేష్కు జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వెంకటేశ్వర్లు పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, పరీక్షల పట్ల భయాన్ని తొలగించి, మెళుకవులలో శిక్షణ ఇవ్వడం వలన రేణిగుంట హాస్టల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినారని జిల్లా కలెక్టర్ మరియు బి సి సంక్షేమ మరియు సాధికారత అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, తిరుపతి సహాయ బి సి సంక్షేమ అధికారిణి జ్యోత్స్న లు వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వెంకటేశ్వర్లు సేవలను విద్యార్థి కె వెంకటేష్ ను అభినందించారు. రేణిగుంట బి సి హాస్టల్ లో మంచి ఫలితాలు రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, రేణిగుంట పట్టణ ప్రముఖులు, రేణిగుంట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## అన్నమయ్య సంకీర్తనలతో పరబ్రహ్మ దర్శనం : ఆచార్య చెన్నప్ప



**తిరుపతి 10 పవర్ మే 14 :** అన్నమయ్య అక్షర సరస్వతిని అశ్రయించి తన సంకీర్తనలతో సామాన్యులకు పరబ్రహ్మ స్వరూపాన్ని చూచిన అనుభూతి కల్పించారని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య చెన్నప్ప పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 617వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతి అన్నమాచార్య కళా మందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు బుధవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య చెన్నప్ప " అన్నమయ్య సంకీర్తనలు - బ్రహ్మసాక్షాత్కారం " అనే అంశంపై ఉపన్యసిస్తూ, ఆనాటి రాజకీయ కాలమాన పరిస్థితుల కారణంగా ప్రజల్లో అడుగంటిన భక్తిభావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీవేంకటేశ్వరస్వామివారిని కేంద్రంగా చేసుకుని అన్నమయ్య సంకీర్తనలు రచించి వ్యాప్తి చేశారని చెప్పారు. భగవంతుని చేరడానికి భక్తి సులభమైనదన్నారు. వ్రతాలు, యగ్నయాగాలు తదితరవాటికి నియమాలు ఉంటాయని, కానీ భక్తికి ఎలాంటి నియమం ఉండవని తెలిపారు. భగవంతుని ప్రేమతో, భయంతో, స్నేహంతో, కోపంతో, ఎన్ని విధాలుగా ఆరాధించినా చేరుకోవచ్చని వివరించారు. తిరుపతికి చెందిన విశ్రాంత ఆకాశవాణి సంచాలకులు శ్రీ మల్లేశ్వరరావు " అన్నమయ్య సంకీర్తనల్లో సామాజిక సందేశం " అనే అంశంపై మాట్లాడుతూ, కవి కూడా సమాజంలో భాగమేనని, సమాజాన్ని వదిలి సాహితీ రచన ఉండదని చెప్పారు. అప్పటి సమాజంలోని అనేక రుగ్మతలను బాహాటంగా విమర్శించి ప్రజల మన్ననలు చూరగొన్న ప్రజాకవి, అభ్యుదయ కవి, సంఘసంస్కర్త అన్నమయ్య అన్నారు. నగరి ప్రభుత్వ డిగ్రీ మరియు పిజి కళాశాల అధ్యాపకులు వరలక్ష్మీ " అన్నమయ్య - తాత్త్వికత " అనే అంశంపై ఉపన్యస్తూ, వైరాగ్యం, విరక్తి, కోర్కెలు లేక పోవడం వంటి వాటిని ప్రభోదిస్తూ, ప్రజలను ఆధ్యాత్మికత, మోక్ష మార్గంలో నడేపేందుకు అన్నమయ్య సంకీర్తనను రచించిట్లు తెలిపారు. వేదాంతాన్ని భక్తి అనే రసగుళిక ద్వారా సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడు అన్నమయ్య అన్నారు. నామ సంకీర్తన, నామ జపంతో జాతి, కుల, మతాలకతీతంగా భగవంతుని చేరవచ్చని తెలిపారు. శ్రీవారిని సంకీర్తన ద్వారా సామాన్యులకు చేరువ చేసేందుకు అన్నమయ్య కృషి చేసినట్లు వివరించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి



చెందిన శ్రీమతి సుశీల బృందం సంగీత సభ, రాత్రి 7 గంటలకు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ శ్రీనివాస్ బృందం హరికథ గానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహతి కళా క్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన కుమారి అనూష, కుమారి ఆర్తి బృందం సంగీత సభ, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన అన్నపూర్ణ గాత్ర సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు శ్రీ మేడసాని మోహన్, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీమతి లత, పెద్ద సంఖ్యలో పుర ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన కావలి : శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట పెన్ పవర్ మే 14 :** బోగోలు మండలం బేతనిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గోచిపాతల సంజయ్ అనారోగ్యంతో నెల్లూరులోని ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన విషయం బోగోలు మండలం అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి తెలపడంతో బేతనిపేట లోని వారి నివాసానికి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీఒక కుటుంబం అని సంజయ్ కు పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఆయనతో మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్ల పల్లి సుధీర్ బాబు, జనసేన నాయకులు సిద్దు, మహిళా నాయకురాలు అరుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ భవిష్యత్తుకు అవసరం : కలెక్టర్





**(3వ పేజీ తరువాయి)** నైపుణ్యాలను మెరుగుపరచడానికి, మరియు సంస్థలతో నేరుగా అనుసంధానమవడానికి అవకాశం లభించనుంది. ఈ కార్యక్రమంలో Dr. యస్. వెంకటేశ్వర్, ఐఏఎస్, కలెక్టర్, తిరుపతి జిల్లా మాట్లాడుతూ జిల్లాలోని డిగ్రీ , ఇంజనీరింగ్ మరియు యూనివర్సిటీ కళాశాలలో జిల్లాలోని ఏపియస్‌యస్‌డిసి ద్వార NASSCOM ఫీచర్ స్కిల్స్ ప్రణాళికలను రూపొందించి పరిశ్రమలు శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ యువతకు ఉపాధి అవకాశాల కొరకు అన్ని విధాలాగా సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. అలాగే అకాడమిక్ ఇన్స్టిట్యూషన్స్, యూనివర్సిటీస్ వివిధ సాంకేతిక సంస్థలు అన్ని కలుపుకొని స్కిల్ గ్యాప్ అనాల్సిస్ సర్వే పూర్తి చేసిన తర్వాత మరొక కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించి అందరికీ ఉపయోగకరంగా ఇండస్ట్రీ వారికి, అలాగే అకాడమిక్ వారికి, నిరుద్యోగ యువతకి, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మన జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమల్లో కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.వి. సుబ్బారావు, ఐ ఏ యస్ (Rtd) వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రసిద్ధి చెందిన విద్యాసంస్థలలో NASSCOM ఫీచర్ స్కిల్స్ అనుసంధానం కొరకు అన్ని విధాలుగా చర్యలు తీసుకొని భవిష్యత్తులో విద్యార్థులు ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ వంటి కోర్సెస్ చేయటం వాళ్ళ ఉపాది అవకాశాలు ఎక్కువగా వస్తాయి అని అన్నారు. అలాగే పరిశ్రమలకు కావాల్సినటువంటి స్కిల్ మాన్ పవర్ ను విద్యాసంస్థల లోనే అకాడమిక్ టైమ్ పీరియడ్ లోనే సిద్ధం చేసుకోవడం కోసం చాలా అత్యవసరమని అందుకు తగినటువంటి సూచనలు సలహాలను ఏపీఎస్ఎస్‌డిసి ద్వారా అకాడమిక్ విద్యార్థులకి అందిచటం చాలా శుభప్రదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ శంకర్, NASSCOM డైరెక్టర్ గారు మాట్లాడుతూ కలెక్టర్ గారితో ఫీచర్ స్కిల్స్ సంబందిచి బ్యాడ్జెస్ విద్యార్థులకి ఇవ్వటం చాల సంతోషంగా ఉంది అన్నారు. అలాగే NASSCOM వారు ఏపీ ఎస్ఎస్డిసి వారి అద్వర్యంలో ఒప్పందం చేసుకోవటం జరిగింది. ముఖ్యంగా ఈ NASSCOM ఫీచర్ స్కిల్స్ డిగ్రీ మరియు ఇంజనీరింగ్ విద్యార్థులకి ఆర్టిఫిసియల్ ఇంటేలిగేన్స్ వంటి కోర్సెస్ ఉచితంగా శిక్షణ తెసుకుని సర్టిఫికేట్ కూడా పొందుతారు. అలాగే సర్టిఫికేట్ కంప్లీట్ చేసిన వారికీ ఉపాధి అవకాశాలు కూడా NASSCOM వారు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు మాట్లాడుతూ రానున్న రోజులో NASSCOM ఫీచర్ స్కిల్స్ డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేసపెట్టి ఇండస్ట్రీ ప్రతినిధులకు విద్యాసంస్థల ద్వారా కావలసినటువంటి మ్యాన్ పవర్ ను వివిధ రకాలైనటువంటి ఏ ఐ ట్రైనింగ్స్ ద్వారా విద్యార్థులకు అకాడమిక్ పీరియడ్లోని ఉచిత శిక్షణను యిచ్చి ఇండస్ట్రీకి కావలసినటువంటి స్కిల్ మ్యాన్ పవర్ ఇవ్వడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. అలాగే జిల్లాలోని స్కిల్ హబ్స్ ద్వారా ఉచిత శిక్షణను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, లీడ్ NASSCOM ఏ పి యస్ యస్ డి సి కోర్డినేటర్స్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవం



**(3వ పేజీ తరువాయి)** కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, , స్థానిక నాయకులు, ప్రజలు, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, జూటూర్ వెంకటేష్, పోతుకుంట రాజు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## శ్రీకాళహస్తి.. క్షతగాత్రుల వివరాలు ఇవే..!



**శ్రీ కాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 14 :** రేణిగుంట-శ్రీకాళహస్తి హైవేపై ల్యాంకో ఫ్యాక్టరీ సమీపంలో బుధవారం ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడిన విషయం తెలిసిందే. బెంగళూరుకు చెందిన 20మంది బస్సులో వస్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రేష్మ శెట్టి(38), రవిశెట్టి (48), వేణుగోపాల్(42), మంజుల(36), సుజల శెట్టి(66), గార్వి శెట్టి(13), ఊసప్ప గౌడ(70), మధుబాబు (46), మృధ్విశెట్టి(6), విహాన్ (8), పురవ్ (15) గాయపడ్డారు. శ్రీకాళహస్తి ఆసుపత్రికి తరలించారు.

## శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మే 14 :** శ్రీకాళహస్తిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళవారం టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. బైకు మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ వాడాలని, కారులో ప్రయాణిస్తున్న వారు సీటు బెల్టు ధరించాలని సూచించారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ మే 14 :** ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. తొలుత ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుండి సి క్యాంప్ రైతు బజార్లో ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. రైతు బజార్ లో ముఖ్యమంత్రి ఇద్దరు పారిశుధ్య కార్మికులు, ఇద్దరు రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సారి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర థీమ్ "బీట్ ది హీట్" అనే అంశం వల్ల జరుగుతోందన్నారు. అందుకనుగుణంగా సి క్యాంపు రైతు బజార్ తో పాటు నగరంలో కూడా స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సందర్భంగా తగిన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రైతు బజార్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తారని,ఆదోని సబ్ కలెక్టర్ సహాయకులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు..ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సి క్యాంపు రైతు బజార్లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజా వేదికలో పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో మాట్లాడతారని, అనంతరం ముఖ్యమంత్రి స్పీచ్ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ..అదేవిధంగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ విజన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. 3000 మంది ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. వేదిక ఇన్చార్జిగా జెడ్పి సీఈవో వ్యవహరిస్తారన్నారు.. బ్యాక్ డ్రాప్, సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సీఎం పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ తగిన బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రజా వేదిక వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. అదే విధంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు రెండు పిజిఆర్ఎస్ కౌంటర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. సౌండ్ సిస్టమ్ అరేంజ్మెంట్, ఇంటర్నెట్ కనెక్షన్ లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు.. ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నీ ఆదేశించారు.. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మెడికల్ క్యాంప్ లు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ డిఎమ్హెచ్ఓ ను ఆదేశించారు.. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్పీ, ఆర్డీఓ, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కొండయ్య, అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తో కలిసి రైతు బజార్, కేంద్రీయ విద్యాలయ పక్కన ప్రజా వేదిక ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.. తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.. పర్యటనలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్పవృక్ష వాహనంపై ఊరేగిన నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి



మహతి కళా క్షేత్రంలో తిరుపతికి చెందిన అన్నపూర్ణ గాత్ర సంగీత కార్యక్రమాలు

## జాతర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**పలమనేరు/పెన్ పవర్ /మే 14 :** బుధవారం ప్రారంభం అయ్యి 16వ తేదీ వరకు జరగనున్న పలమనేరు గంగమ్మ జాతర ప్రాంతాలను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు పరిశీలించారు. ఈరోజు నుండి మొదలైన గంగమ్మ జాతర సందర్భముగా పలమనేరులో కొలువు తీరిన గంగమ్మను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. భద్రతా ఏర్పాట్ల పరిశీలనో బాగంగా ఆలయ ప్రాంతాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, కంట్రోల్ రూమ్ లోని సి.సి. కెమెరాల పనితీరును, భక్తుల రక్షణార్ధం తీసుకున్న చర్యలను పర్యేక్షించి బందోబస్తు అధికారులకు పలు సూచనలు చేసారు. ఎస్పీ మాట్లాడుతూ... జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా, జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు అమలులో ఉంటుందనీ, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని, అలాగే జాతర ముగిసేవరకు పోలీసు శాఖకు సహకరించాల్సిందిగా కోరారు. భక్తుల రక్షణార్ధం, భద్రతా చర్యలుగా జాతర ప్రాంగణంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. పిక్పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టలు వంటి అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు నిష్ణాతులైన క్రైం సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు, పార్కింగ్ సదుపాయాలు, వైద్య సేవలు, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్పష్టం చేశారు. భక్తులు నిశ్చింతగా జాతరలో పాల్గొనడానికి అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, గంగమ్మ తల్లిని దర్శించుకునే స్థలం నుండి ఊరేగింపు జరిగే ప్రదేశాలు మరియు డీజే నిర్వహణ జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబడినట్టు పేర్కొన్నారు. ఈ కెమెరాలను 24/7 పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు. ఎవరికైన ఏదైనా సమస్య ఉన్న మీ దగ్గరలో ఉన్న పోలీసులకు లేదా డయల్ 112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005 కు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సబ్-డివిజన్ డి.ఎస్పీ దేగల ప్రభాకర్, పలమనేరు అర్బన్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, పలమనేరు ఎస్.ఐ. స్వర్నతేజ, ఆలయ ధర్మకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలుపై పబ్లిక్ నోటీస్ ఇవ్వాలి

### బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేసే వారితో జరిమానాలు వసూలు చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ మే 14 :** నగరంలో ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, దుకాణదారులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో సెవెన్ హిల్స్ కాలనీ వద్ద బుధవారం ఉదయమే ఇంటింటి చెత్త సేకరణను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వచ్చి ప్రతిరోజు చెత్తను సేకరిస్తున్నారా, పారిశుద్ధ్యం బాగా చేస్తున్నారా, తదితర వివరాలను ప్రజలతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలుపై ఈరోజు పబ్లిక్ నోటీస్ ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే అలాంటి దుకాణదారులకు నోటీసులు ఇచ్చి వారి నుంచి జరిమానాలు వసూలు చేయాలన్నారు.

ప్రతి టీ షాపు, ఇతర దుకాణాల చుట్టూ చెత్తను వేయరాదని తెలియజేయాలని, ప్రతి దుకాణం వద్ద తడి చెత్త, పొడి చెత్తలకు సంబంధించి వేరువేరుగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని పబ్లిక్ నోటీసులు ఇవ్వాలన్నారు. జిల్లా ప్రజలకు తెలియజేయడమేమనగా, మీ షాపు చుట్టూ చెత్త ఉంటుంది, ఇంటింటి నుంచి చెత్త సేకరణకు వచ్చినప్పుడు దానిని అందజేయాలని, మీరు చెత్తను అక్కడే వేస్తున్నారని, అలా చేయడం చట్టరీత్యా నేరమని, జరిమానాలు వసూలు చేస్తామని నోటీసులు ఇవ్వాలన్నారు. ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హౌసింగ్ బోర్డ్ లో సెవెన్ హిల్స్ కాలనీ వద్ద డ్రైనేజీ లేదని స్థానికుడు మహమ్మద్ ముస్తఫా తెలియజేయగా, ఈ విషయమై ఆ స్థలాన్ని తనిఖీ చేసి అక్కడ డ్రైన్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నగర పాలక సంస్థ కమిషనర్ని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ లోని రామ్ నరేష్ ఫంక్షన్ హాల్ వద్ద డ్రైనేజీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజీలో చెత్తను, ప్లాస్టిక్ ను తొలగించాలని చెప్పినా ఎందుకు చేయలేదని, వెంటనే డ్రైనేజీ శుభ్రం చేసే పనులను చేపట్టాలని, పనులు పూర్తి అయ్యాక



ఫోటోలు పంపించాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, డ్రైనేజీని వెంటనే శుభ్రం చేయాలన్నారు. నగరంలోని గార్బేజ్ వల్లరబుల్ పాయింట్ల వద్ద శుభ్రం చేసి ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఎస్ఈ చంద్రశేఖర్, ఎం.హెచ్.ఓ నరసింహులు, ఈఈ షకీర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సెక్రటరీ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి





**అనంతపురం, పెన్ పవర్ మే 14 :** రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌరవ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 15, 16, 17 వ తేదీలలో అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గుత్తి మండలం బేతాపల్లిలో పర్యటిస్తుండగా, గ్రామం వద్ద హెలిప్యాడ్, సభా వేదిక మరియు రెన్యూ విండ్ ఎనర్జీ (జెఎంబి) ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ను వెంటనే సిద్ధం చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, మంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.

ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. సభ ప్రాంగణం వద్దగల హై టెన్షన్ టవర్ వద్ద బార్కెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.అండ్.బి అధికారులను, అటువైపు ఎవరిని వెళ్లకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటనపై ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లపై తగు సూచనలు, సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఓబులేసు, ఆర్.అండ్.బి అధికారులు, పోలీసు అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 31వ తేదీ వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణ : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ మే 14 :** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి ఎం.ఎన్.వి.రాజు, శిక్షకులు, క్యాంపు కోచ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా 8 సం.ల నుండి 14 సం.ల చిన్నారులకు ఉచితంగా శిక్షణను ఇచ్చి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు గాను క్రీడా శిక్షణ శిబిరాలకు వాలీబాల్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, యోగ, టైక్వాండో, బాక్సింగ్, కబడి, కోకో, ఆర్చరీ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి శిక్షణా శిబిరానికి 5 వేల విలువ గల క్రీడా కిట్లు, క్యాంపు ఇంఛార్జి కు గౌరవ వేతనం 1500ల రూపాయలు, క్యాంపు నిర్వహణ నిమిత్తం 500 రూపాయలు మొత్తంగా 50 క్రీడా శిక్షణ శిబిరాలకు రూ.3.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ శిక్షణా శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో శిక్షణ తీసుకోవాల్సిన ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు క్రీడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు






**గిద్దలూరు పెన్ పవర్ మే 14 :** రాచర్ల మండలం యడవల్లి అడ్డరోడ్ సమీపంలో అమరావతి – అనంతపురం జాతీయ రహదారి పై ఐటిఐ కాలేజీ దగ్గర ఆగి ఉన్న కార్ ను బైకు ఢీ కొన్న సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. దీంతో బైక్పై ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే గిద్దలూరు మండలం బురుజుపల్లి గ్రామానికి చెందిన రసూల్ ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డుపై ఆగివున్న కారును వెనుక వైపు కొంది దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న రసూల్కు బలమైన గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటా హుటీనా సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని అంబులెన్సు సహాయం తో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన

### - డియం శ్రీనివాసులు



**కావలి పెన్ పవర్, మే 14 :** కావలి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీని వాసులు తెలిపారు. బస్టాండ్ పరిశుభ్రత కొరకు చెత్త బుట్టలను ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటి కప్పుడు సిబ్బంది ద్వారా శుభ్రం చేయిస్తున్నామన్నారు. తరచూ జరుగుతున్న సెల్ ఫోన్, జేబు దొంగతనాలను నివారించడానికి, సీసీ కెమెరాను ఏర్పాటు చేశామని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు, వేసవి కారణంగా వడదెబ్బ నివారించడానికి తగుసూచనలు మైక్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. పాత మరుగుదొడ్లను రిపేర్ చేయించి, రంగులు వేయించడంతో పాటు నూతనంగా మూత్రశాల నిర్మాణం ప్రారం భించామన్నారు. బస్టాండ్ మరియు బస్సులలో క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని అన్నారు. ప్రతిరోజూ మెకానికల్ సిబ్బంది, సూపెర్వైసోర్ల తో కలసి టెస్ట్ డ్రైవ్ చేసి, బస్సు కండిషన్ మెరుగు పరుస్తున్నామని వివరించారు. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొని తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

## అన్ని ఆన్లైన్ దరఖాస్తులకు గృహ నిర్మాణం నీటి పన్ను



**విజయవాడ పెన్ పవర్ మే 14 :** విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి బుధవారం రీసర్వే, రెగ్యులరైజేషన్ జీవో, అన్ని ఆన్లైన్ దరఖాస్తులకు గృహనిర్మాణం, నీటి పన్ను, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ద్వారా స్వయం సహాయక మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, మే 14 :** పట్టణ ప్రాంతాలలో గల పేద మహిళల ఆర్థిక సాధికారికత లక్ష్యంగా.. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎస్హెచ్జీ రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు ముద్ర, స్టాండప్ ఇండియా వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలను అందించి వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచవచ్చని అందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందించే బ్యాంకు లింకేజీ, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ మౌర్య, మెప్మా పీడీ రవీంద్ర, ఎల్ డి ఎం. విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాలలోని మహిళలు మెప్మా ద్వారా ఆర్థిక సహాయంతో పాటు వారికి ఉన్నటువంటి యూనిట్ల ద్వారా అభివృద్ధి చెందడంతో పాటు నూతన యూనిట్ల ను ఏర్పాటు చేయాలని తెలిపారు. రాపిడ్ వెహికల్స్, తృప్తి క్యాంటీన్, టూరిజం సర్వీసెస్, అమృతమిత్ర వంటి స్పెషల్ ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా ఎక్కువ మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకు సంబంధించిన లక్ష్యాలతో పాటు పూర్తిచేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉపాధి కల్పించడం వలన ఆర్థిక అభివృద్ధి తో పాటు మహిళా సాధికారత సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలచే పెట్రోల్ బంకు నిర్వహణకు సంబంధించిన స్థల సేకరణ చేపట్టి పెట్రోల్ బంకు ఏర్పాటు కు సంబంధించిన పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీంద్ర, ఎల్ డి ఎం విశ్వనాథ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్ రావు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య ఇతర మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిన్నారికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**కొమరోలు పెన్ పవర్ మే 14 :** లివర్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అశ్విత కుటుంబానికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు తమ దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో పదివేల రూపాయల సహాయాన్ని అందించి మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. మానవసేవయే మాధవసేవ అనే మదర్ తెరిసా సూక్తితో ముక్కు శరత్ బాబు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ స్థాపించి గత ఐదు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల కంభం మండలం లింగాపురం గ్రామానికి చెందిన కర్రే నాగ శేషు కుమార్తె అశ్విత లివర్ వ్యాధితో బాధపడుతూ మృత్యువుతో పోరాడుతున్నది. ఆమెను హైదరాబాదులోని నానాక్రమ్ కూడా స్టార్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. అయితే అశ్వితకు లివర్ ట్రాన్స్ ప్లాంట్ తప్పనిసరి అని అక్కడ డాక్టర్లు నాగశేషుకు తెలిపారు. అందుకు చాలా డబ్బు అవసరమని తెలియడంతో నాగ శేషు ఆవేదనకు ,ఆందోళనకు గురవుతున్నాడు .సమాచారం అందుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు తన సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు సమకూర్చి హైదరాబాదులోని ఆసుపత్రికి వెళ్లి అస్వితను పరామర్శించి, అశ్విత తండ్రి నాగ శేషుకు పదివేల రూపాయలను అందజేశారు. దీనితో నాగ శేషు, అతని కుటుంబ సభ్యులు దివ్య హెల్పింగ్ హాండ్స్ అర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబుకు, ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబుతో పాటు సభ్యులు కే సిద్దయ్య ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యపు సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తా

### మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, మే 14 :** నగర పంచాయతీ పరిధిలోని ఎటువంటి పారిశుద్ధ్యపు సమస్యలున్న, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పొదిలి మునిసిపల్ కమిషనర్ కేవిల్ నారాయణరెడ్డి చెప్పారు బుధవారం నాడు బుధవారం నాడు ఆయన పట్టణంలోని తూర్పు పాలెం ఏరియా లో పర్యటించి, అక్కడ పారిశుద్ధ్యన్ని పరిశీలించారు అలాగే మంచినీటి సరఫరా విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మువ్వల పార్థసారధి, తెలుగుదేశం నాయకులు ముల్లా జిలాని తదితరులు కమిషనర్ తో మాట్లాడి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు పారిశుధ్యపు, త్రాగునీటి సరఫరా తదితర సమస్యలను తన దృష్టికి తీసుకునే రావాలని కమిషనర్ నారాయణరెడ్డి బిజెపి నాయకులు పార్థసారథి, దేశం నాయకులు జిలాని తదితరులకు చెప్పారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిఘా కన్ను

### - ప్రచార కరపత్రం ఆవిష్కరించిన సిఐ చావా హాజరత్తయ్య



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 14 :** నిత్యం జరుగుచున్న నేరాల నియంత్రణను అరికట్టేందుకు, నేరస్తులను గుర్తించేందుకు నివాస ప్రాంతాలు, వాణిజ్య వ్యాపార కేంద్రాల వద్ద తప్పనిసరిగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సింగరాయకొండ సి.ఐ చావా హాజరత్తయ్య పేర్కొన్నారు. బుధవారం సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో ఎస్సై, పోలీస్ సిబ్బంది తో కలిసి ప్రచార కరపత్రాలు, స్టిక్కర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరాయకొండ సర్కిల్ పరిధిలో ప్రత్యేకంగా సింగరాయకొండలో గత కొంత కాలంగా నేరాలు, గృహ దొంగతనాలు, పిల్లల అపహరణాలు చోటు చేసుకున్నాయని అలాంటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల సహకారం అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు తమ బాధ్యతగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సింగరాయకొండ లో ప్రయివేటు విద్యా సంస్థ చైతన్య టెక్నో వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సమాచారం ప్రజలకు చేరే విధంగా తోడ్పాటు ఇవ్వాలని ప్రయివేటు విద్యా సంస్థలను కోరారు. ఈ కార్యక్రమం లో సింగరాయకొండ ఎస్సై బి. మహేంద్ర, ఏ.ఎస్సై మహబూబ్ బేగ్, పోలీస్ సిబ్బంది, సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో అందరు పాల్గొనాలి



**ఆర్‌సి ఇంచార్జి యర్ర గొండపాలెం పెనపవర్ మే 14 :** సమాజంలో నిస్సయా పరిస్థితిలో ఉన్న అబాగ్యులను, అన్నార్తులను, మానవతా దృక్పధంతో ఆదుకోవాలని, తమవంతుగా సహాయం చేయాలని యస్ ఆర్‌ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మండలంలోని చిన్నబోయల పల్లి గ్రామంలో పేదరికంలో ఉండి అనారోగ్యంతో బాధ పడుతున్న పెండ్యాల సుబ్బమ్మకు చేయూత అందించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు అనేక మంది పాశ్యాత ఫ్యాషన్లతో, దుబారా ఖర్చులు చేయడం చూస్తున్నామని వాటిని తిరస్కరించి నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు చేకూరి చంద్రశేఖర్, మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుస్సేన్, డాక్టర్ మన్నే యూత్ నాయకులు వేగినాటి ఆత్మ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఏలూరి కృషితో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 14 :** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గం లోని మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించడంతో మార్టూరు మండల రైతాంగం 250 హెక్టార్లలో పామాయిల్ సాగు ఉద్యాన శాఖ గ్రీన్ సిగ్నల్ వెలువరించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ప్రభుత్వం రైతులు ఫస్ట్ ఫేస్ కింద సాగు చేసే ఈ 250 ఎకరాలకు సరిపడా మొక్కలను అజంతా సోయా సీడ్స్ లిమిటెడ్ సమకూర్చనుంది. ఒక హెక్టార్కు రూ.20 వేల విలువచేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనుంది. అంతేకాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించింది. ఎమ్మెల్యే ఏలూరి వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో మార్టూరు, బల్లికురవ మండలాల్లోని ఉద్యాన రైతులను ఆధునిక సాగుకు వైపు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగుకు మన ప్రాంతము అణువుగా మారనుంది. అంతేకాక ఇంపోర్టెడ్ మొక్కలు సాగు చేసే ఆయిల్ ఫామ్ రైతులకు మొక్కలు కొనుగోలు కోసం నూరు శాతం రాయితీగా రూ.29 వేలు అందజేయనున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మార్టూరు మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు 250 ఎకరాల్లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అన్నదాతల్లో ఆనందం తాండవిస్తోంది.

**ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి... :**

అన్నదాతలు సాగును లాభ సాటిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రతినిత్యం వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుడతారు. దీనిలో భాగంగా రైతులు కొత్త సాగు వైపు నడిపేందుకు రైతుల్లో చైతన్యం నింపుతున్నారు. గతంలో బొప్పాయి సాగుకు శ్రీకారం చుట్టి రైతులందరూ లాభాలు అర్జించేలా వినూత్న పద్ధతులు పాటించి రైతులకు ఆదర్శంగా నిలిచారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తో మార్టూరు బల్లికురవ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ శాఖకు పలుమార్లు లేఖలు సైతం రాశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు మార్టూరు మండలంలో 100 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎమ్మెల్యే ఏలూరికి రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## వేరుశనగ విత్తన పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలి : కలెక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, పెన్ పవర్ మే 14 : వచ్చే ఖరీఫ్ నేపథ్యంలో వేరుశనగ విత్తన పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రైమరీ సెక్టర్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ – 2025లో 50,592 క్వింటాల విత్తన వేరుశనగను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విత్తన పంపిణీకి సంబంధించి రోజువారి యాక్టివిటీలను తయారు చేయాలని, ఏ రోజు ఎక్కడ నిల్వ పెట్టాలి, పంపిణీ ఎప్పుడు చేపట్టాలనేది ప్రణాళిక రూపొందించాలన్నారు. కిసాన్ డ్రోన్స్ సిహెచ్సికి సంబంధించి జిల్లాలోని 31 మండలాల్లో 26 గ్రూపులను గుర్తించడం జరిగిందని, ఆయా గ్రూపులకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. కిసాన్ డ్రోన్లకు సంబంధించి రైతుల గ్రూపులను ఎంపిక చేయాలని, జిల్లాలో 35 డ్రోన్లను కేటాయించగా 26 గ్రూపులను ఎంపిక చేయడం జరిగిందని, మిగిలిన గ్రూపులను ఎంపిక చేసి, ఈనెలాఖరు డ్రోన్ల పంపిణీ పూర్తి కావాలని, ఇందులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరగా అందించేలా చూడాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ ఇరువైపుల రైతులు ఉద్యాన పంటలు సాగుచేసేలా చూడాలని, ఇప్పటికి ఎంతమంది రైతులు ఉద్యాన పంటలను సాగు చేశారు అనే వివరాలను అందించాలని, కాలువ ఇరువైపులా మరింతమంది రైతులు ఉద్యాన పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువ గట్లపై టేకు మొక్కల బౌండరీ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడి ఫిరోజ్ ఖాన్, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, ఎడిఎలు, ఏడి రాకేష్, ఏవో బాలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి









**అనంతపురం, పెన్ పవర్ మే 14 :** అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో ఉన్న రాజహంస అపార్ట్మెంట్ లో జిల్లా ఫైర్ శాఖ, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని రాజహంస అపార్ట్మెంట్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. అపార్ట్మెంట్లో 77 కుటుంబాలు ఉంటే 400 నుంచి 500 దాకా జనాభా ఉంటుందని, ఇలాంటి స్థలాల్లో మానవ నష్టాలు ఉండే అవకాశాలుంటాయని, అప్పుడు బాంబు పేలితే, ఆ భవనం కూలిపోతే ఏం చేయాలి, సైరన్ మోగినప్పటి నుంచి చివరికి వారు రెస్క్యూ చేసి హాస్పిటల్ కి చేర్చేదాకా వివిధ రకాల డ్రిల్స్ ని మొదట అధికారులు చూపించడం జరిగిందన్నారు. వినూత్నమైన పరికరాల గురించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు కూడా డ్రిల్ గురించి నేర్చుకున్నారన్నారు. తరువాత ఇక్కడున్న పౌరులచేత రెస్క్యూ చేయించడం జరిగిందని తెలిపారు. మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, యువకులకి ఎక్కువగా అవగాహన రావాలని క్విజ్ పోటీలను నిర్వహించామని, ఖచ్చితమైన సమాధానం ఇచ్చిన వారికి బహుమతులు కూడా ఇచ్చామన్నారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీజ్ ఫైర్ ఉన్నా సరే ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం యంత్రాంగం వచ్చినప్పుడు వారికి ఎలా సహకరించాలి అనేది తెలుసుకోవాలన్నారు. అంతకుముందు అకస్మాత్తుగా ఏదైనా విపత్తు సంభవిస్తే...విపత్కర, సంక్షోభ పరిస్థితులు ఎదురైతే....యుద్ధం వల్ల బాంబులు పడి లేదా గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే.... అలాంటి సమయంలో ప్రభుత్వం ఏవిధమైన సహాయ చర్యలు తీసుకుంటుంది, వివిధ ప్రభుత్వ శాఖలు ఎటువంటి చర్యలు చేపడతాయి.. ఆయా శాఖల సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను ఏవిధంగా కాపాడతారు...అన్న అంశాలను కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు. బాంబులు, ఇతర ప్రేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే విధానాన్ని కూడా వివరించారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖ, ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, తదితర శాఖలు ఈ విన్యాసాల్లో భాగస్వాములు అయ్యాయి. పై అంతస్థులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోవడం, క్షతగాత్రులను అక్కడినుంచి క్రిందకి దించడం, వారికి వైద్య సహాయాన్ని అందించడం, హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బందికి ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సహాయ పడటం, అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాని పక్షంలో ఎన్డిఆర్ఎఫ్ దళాలు జత కలవడం, ప్రజల ప్రాణాలను రక్షించి, సహాయ చర్యలు చేపట్టడం తదితర అంశాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ ప్రేరేపిత ప్రమాదాలను సైతం ఎదుర్కొనే విధానాన్ని వివరించి, అధికారులు తమ సన్నద్ధతను తెలియజేశారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, యువకులకి అవగాహన రావాలని క్విజ్ పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్డిఆర్ఎఫ్, జిల్లా ఫైర్ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





తిరుపతికి చెందిన సుశీల బృందం సంగీత సభ, రాత్రి 7 గంటలకు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ శ్రీనివాస్ బృందం హరికథ గానం

## వికలాంగుల పట్ల కనికరం చూపించండి సారూ!

### జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వికలాంగుల సంఘం నాయకుని విన్నపం



**పొదిలి, పెన్ పవర్, మే 14 :** సమాజంలోని వికలాంగుల పట్ల అధికారులు కనికరం చూపించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముళ్ళ మదర్ వలి కోరారు బుధవారం నాడు జిల్లా కేంద్రమైన ఒంగోలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు జిల్లాలోని పలు వైద్యశాలల్లో సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ లకు వెళ్లే దివ్యాంగుల పట్ల అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ఆయన చెప్పారు వారి నిర్లక్ష్యం కారణంగా దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ల పట్ల ప్రభుత్వ వైద్యశాలల అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపించడం జరుగుతుందన్నారు నడవలేని శారీరక దివ్యాంగులు వైకల్య నిర్ధారణ పరీక్షలకు వచ్చినప్పుడు, వారికి వీల్ చైర్లు కూడా అందుబాటులో ఉంచడం లేదన్నారు అలాగే దివ్యాంగులు కూర్చునేందుకు కనీసం కుర్చీలు కూడ ఏర్పాటు చేయడం లేదని, మరికొన్ని ఆసుపత్రులలో మంచినీటి వసతులు కూడా కల్పించగా పోవడంతో వెరిఫికేషన్ కోసం వెళ్లే దివ్యాంగులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మధార్ వలి జిల్లా జాయింట్ కలెక్టర్కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు దివ్యాంగుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, వారికి సదరం రివెరిఫికేషన్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

## ఈ విద్యా సంవత్సరం నుంచే బిసి బాలికల కాలేజీ హాస్టల్ ప్రారంభిస్తాం !!!

**గిద్దలూరు పెన్ పవర్ మే 14 :** గిద్దలూరు పట్టణంలో ని బిసి బాలికల కాలేజీ హాస్టల్ ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభిస్తామని , అందులో ఎలాంటి శతాబిశాలు లేవని బిసి సహాయ సంక్షేమాధికారి సుబ్బారావు తెలిపారు. "ఈవిద్యా సంవత్సరం నుండైన బిసిబాలికల కాలేజీ హాస్టల్ ప్రారంభమయ్యేనా?? అన్న శీర్షిక తో పెన్ పౌరులో కథనం వెలువడిన నేపథ్యంలో ఎమ్మెల్యే అశోకరెడ్డి కార్యాలయం జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు . దీంతో బిసి సహాయ సంక్షేమాధికారి సుబ్బారావు స్పందించి ఈ విద్యా సంవత్సరం నుండే బిసి బాలికల కాలేజీ హాస్టల్ ను ప్రారమిస్తామని, అడ్మిషన్లు కూడాతీసుకుంటామన్నారు. గిద్దలూరులో బిసి బాలికల కాలేజీ హాస్టల్ గత మూడేళ్ళుగా మూతపడిన విషయమ పెన్ పవర్ పత్రిక వెలుగులోకి తెచ్చింది. ఆ హాస్టల్ తిరిగి పునరుద్ధరణ కు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే అశోకరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు . ఈవిద్యా సంవత్సరం నుండే పునఃప్రారంభం చేయాలని ఆదేశించారు .ప్రస్తుతం ఉన్న బిసి బాలికల వసతి గృహంలో ప్రారంభించి ఆతరువాత భవనం చూసుకోవాలని తెలిపారు దీంతో సంబంధిత అధికారులు హాస్టల్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత కొంత కాలంగా హాస్టల్ మూత పడి ఉండటంతో విద్యార్థినిలకు వారి తల్లిదండ్రులకు తెలిసేవిధంగా ప్రచారం నిర్వహిచాలని ఎమ్మెల్యే సూచించారు.

## ధర్నాలో పాల్గొన్న సిఎస్ పురం ఏపీటీఎఫ్ నాయకులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 14 :** జిఓ నెంబర్ 19 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన 9 రకాల పాఠశాలల వ్యవస్థని ఉపసంహరించుకోవాలని, అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1 నుండి 5 తరగతులు ఉండే విధంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలు లేదా బేసిక్ ప్రైమరీ స్కూల్స్ మాత్రమే ఉండాలని, 1 నుండి 5 తరగతులు హై స్కూల్ కు అనుసంధానం చేసే విధానం విరమించుకోవాలనే తదితర డిమాండ్ ల సాధన కోసం ఈ రోజు విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమం లో సి యస్ పురం ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినట్లు ఏపీటీఎఫ్ సిఎస్ పురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి జెఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన అన్ని యూపీ స్కూల్స్ కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో 45 మంది దాటినచోట రెండవ సెక్షన్, ఆపై ప్రతి 35 మందికి అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని , ప్రతి ప్రాథమిక పాఠశాల కు 2 ఎస్ జి టి పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న 3 డిఏ లు విడుదల చేయాలని, 12 వ పి ఆర్ సి ప్రకటన విడుదల చేయాలని, 30% మధ్యంతర భృతి చెల్లించాలని, 11 వ పి ఆర్ సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, తెలుగు మీడియం కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సియస్ పురం నాయకులు పి మాలకొండయ్య, బి చిన్న నారాయణ, చాంద్ బాషా, జి.శ్రీహరి, సయ్యద్ ఖాజా రహంతుల్లా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

### అన్నవరం సత్యదేవుని, వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సర్పంచ్ ఖాదర్ బీ బుజ్జి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 14 :** కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మరియు ఏలూరు జిల్లా ద్వారక తిరుమల దివ్య పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి స్వామి వార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం వేద పండితులు స్వామి వారి పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎడిటర్ వ్యూ

## చినబాబు చేతిలోనే..

ఈ నెలలో మంత్రి నారా లోకేశ్ కు కీలక పదవి లభించనుంది. పార్టీ నేతల డిమాండ్ కు చంద్రబాబు ఓకే చెప్పినట్లు తెలిసింది. ఈ నెలలో టీడీపీ మహానాడు జరగనుంది. కడప జిల్లాలో నిర్వహించనున్న ఈ మహానాడులో అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పనుంది. ఇప్పటి వరకూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేశ్ అంతకంటే కీలకమైన పదవిని చేపట్టబోతున్నారన్న టాక్ పార్టీలో వినపడుతుంది. కార్యకర్తలు కూడా నారా లోకేశ్ నాయకత్వం కావాలని బలంగా కోరుకుంటుండటంతో ఈ మేరకు లోకేశ్ కు కీలకమైన పదవి కట్టబెట్టే అవకాశముందని తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే కొందరు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆయన నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోయినా ఖచ్చితంగా అంగీకరిస్తారన్న నమ్మకంతో పసుపు పార్టీ నేతలున్నారు. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేశ్ పదవి పై చర్చించనున్నారు.

**పార్టీల్నోరీ, ప్రభుత్వంలోనూ,**

ఎవరు అవునన్నా.. కాదన్నా నారా లోకేశ్ ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకం. ఆయన తన ముద్రను అన్ని రకాలుగా చూపించుకుంటున్నారు. దీంతో పాటు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. నారా లోకేశ్ ఈ తరం నాయకుడు కావడంతో పాటు యూత్ కు కనెక్ట్ కావడంతో ఆయన ఇమేజ్ ను మరింత పార్టీ పరంగా పెంచాలన్న ప్రయత్నంలో పార్టీ నేతలున్నారు. చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తూ ఇటు పార్టీ కార్యక్రమాలను చక్కబెట్టలేకపోతున్నారు. చంద్రబాబు కూడా వీలయినంత వరకూ జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు నియోజకవర్గాల్లోనూ ముఖ్య కార్యకర్తలతో సమావేశమవుతున్నప్పటికీ లోకేశ్ అయితే బాగుంటుందన్న సూచనలు బలంగా వినిపిస్తున్నాయి. పొలిట్ బ్యూరోతో పాటు పార్టీలోనూ యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. సీనియర్లకు మాత్రం సలహాలు, సూచనలు అందించేలా ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయనున్నారు.

**ఉప ముఖ్యమంత్రి పదవి విషయంలో...**

అయితే మొన్నటి వరకూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు బాగానే వినిపించాయి. అయితే ఆ సౌండ్ ను మాత్రం చంద్రబాబు సమర్థవంతంగా కొంత అణిచి వేయగలిగారు. కొందరు ఒక అడుగుముందుకు వేసి కాబోయే ముఖ్యమంత్రి అని సంబోధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత చీవాట్లు కూడా తిన్నారు. అయితే పార్టీలో భవిష్యత్ అంతా లోకేశ్ దే ఉంటుందని భావించిన నేతలు ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదు. డిప్యూటీ సీఎం అంటే కొన్నిఆటంకాలు ఉండవచ్చని, కానీ పార్టీ విషయంలో మాత్రం లోకేశ్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని అంటున్నారు. నిత్యంకార్యకర్తలకు అందుబాటులో ఉండే లోకేశ్ కు కీలక పదవి ఇస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని చంద్రబాబు చెవిలో మరీ చెప్పే వారి సంఖ్య ఎక్కువవుతుంది.

**పార్టీ పగ్గాలు...**

మహానాడులో పార్టీ పగ్గాలు ఇక లోకేశ్ చేతికి అందేలా పదవిని రెడీ చేస్తున్నారట. ఇప్పటికే పార్టీ అంతా లోకేశ్ కనుసన్నల్లోనే నడుస్తుంది. అయితే అధికారికంగా దానికి ముద్ర పడాలంటే కీలకమైన పదవి అప్పగించాలన్న డిమాండ్ ఊపందుకోవడంతో పాటు లోకేశ్ అయితేనే కార్యకర్తలు కూడా హ్యాపీగా ఫీలవుతారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినిపిస్తుంది. అందుకే కడప జిల్లాలో ఈ నెలలో జరిగే మహానాడులో లోకేశ్ కు కీలక పదవిని అప్పగించే యోచనలో చంద్రబాబు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఇక అధికారికంగా లోకేశ్ పార్టీలో మరింత కీలకంగా నిర్ణయాత్మక శక్తిగా చినబాబు మారనున్నారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో దీనిపై చర్చించి ఆమోద ముద్ర వేసే అవకాశాలున్నాయి.

# సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి

- 2 పేజి తరువాయి

ఆరోగ్యం మనం తినే తిండి, మన అలవాట్లు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే చికెన్, చేపలు, గుడ్లు వంటి ఆహారానికి ప్రాధాన్యత పెరుగుతోంది. గుడ్ల వినియోగం తగ్గిందని కొందరు మిత్రులు చెబుతున్నారు, దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నేను కూడా ఉదయం అల్పాహారంగా కేవలం ఆమ్లెట్ మాత్రమే తీసుకుంటాను, నా జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నాను" అని ఆయన వివరించారు.ప్రోటీన్లతో పాటు, సమతుల ఆహారం కోసం సిరిధాన్యాలు (మిల్లెట్స్), పండ్లు, కూరగాయల వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్పుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యానవన పంటలకు (హార్టికల్చర్) ప్రాధాన్యత పెరిగిందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

## మాచర్ల మున్సిపాలిటీ చైర్మన్ గా తురకా కిశోర్ ను
# తొలగించిన కూటమి ప్రభుత్వం

- 2 పేజి తరువాయి

ముఖ్యంగా కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాకపోవడం వంటి అంశాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఏపీ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 16(1)(కె) నిబంధనలను తురకా కిశోర్ ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో అతడిని పదవి నుంచి తప్పిస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. తురకా కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది.గతంలో చైర్మన్ అధికారాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై తురకా కిశోర్‌కు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ నోటీసులపై అతడి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, తాజా పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ ఈ తొలగింపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ పరిణామం మాచర్ల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి చైర్మన్ ఎంపిక ప్రక్రియపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో... టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమలపై తురకా కిశోర్ దాడి చేయడం సంచలనం సృష్టించింది. కిశోర్ పై 10 వరకు కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. వాటిలో మూడు హత్యాయత్నం కేసులు కాగా, మరో 7 ఇతర కేసులు ఉన్నాయి. కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు.

## శత్రు డ్రోన్లకు చెక్!
# 'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

- 2 పేజి తరువాయి

ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు.

**2.4 కిలోమీటర్ల దూరం నుంచే శత్రు డ్రోన్లను గుర్తించే భార్గవాస్త్ర**

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు.

ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.

## భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం

- 2 పేజి తరువాయి

(భూమి ఆక్సిజన్ సహిత వాతావరణ భవిష్య జీవితకాలం) పేరుతో ప్రచురితమయ్యాయి. టోక్యోలోని టోహో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కజుమి ఒజాకి నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం, సూర్యుడి వయసు పెరిగే కొద్దీ భూ వాతావరణంలో సంభవించే మార్పులను అంచనా వేయడానికి సుమారు 400,000 అనుకరణలు (సిమ్యులేషన్లు) నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా భూమిపై ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోయే సమయం గురించి ఒక అంచనాకు వచ్చారు.

**ఆక్సిజన్ క్షీణతకు కారణాలు:**

ఈ అధ్యయనం ప్రకారం, సూర్యుడు వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా, ప్రకాశవంతంగా మారతాడు. ఈ సౌర వికిరణం పెరుగుదల భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, ఇది పలు మార్పులకు దారితీస్తుంది:

నీరు ఆవిరైపోవడం: పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా భూమిపై ఉన్న జలాశయాల నుండి నీరు వేగంగా ఆవిరై, వాతావరణంలో నీటి ఆవిరి స్థాయిలు పెరుగుతాయి.

ఉష్ణోగ్రతల పెరుగుదల: భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, జీవరాశి మనుగడకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి.

కార్బన్ చక్రానికి అంతరాయం: అధిక వేడి కార్బన్ చక్రాన్ని బలహీనపరుస్తుంది. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ )ను నియంత్రించడంలో ఈ చక్రం కీలక పాత్ర పోషిస్తుంది.

మొక్కలు నశించడం: కార్బన్ చక్రం దెబ్బతినడంతో, కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే మొక్కలు నశించిపోతాయి, ఫలితంగా ఆక్సిజన్ ఉత్పత్తి నిలిచిపోతుంది.

**వాతావరణంలో మార్పులు:**

కార్బన్ చక్రం క్షీణించిన తరువాత, భూ వాతావరణం అధిక మీథేన్, తక్కువ ఆక్సిజన్‌తో కూడిన ఆదిమ కాలం నాటి భూమి స్థితికి చేరుకుంటుందని పరిశోధన వెల్లడించింది. కిరణజన్య సంయోగక్రియ చేసే జీవుల విస్తరణ కారణంగా భూమి వాతావరణం ఆక్సిజన్‌తో సమృద్ధిగా మారిన 'గ్రేట్ ఆక్సిడేషన్ ఈవెంట్'కు ముందున్న పరిస్థితులను ఇది పోలి ఉంటుంది. ఒక కీలక దశకు చేరుకున్న తర్వాత, కొన్ని వేల సంవత్సరాల వ్యవధిలోనే భూమిపై ఆక్సిజన్ వేగంగా క్షీణిస్తుందని సిమ్యులేషన్లు అంచనా వేస్తున్నాయి. ఆక్సిజన్ తగ్గడంతో పాటు మీథేన్ వాయువు స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మానవులతో సహా సంక్లిష్టమైన ఏరోబిక్ (ఆక్సిజన్‌పై ఆధారపడే) జీవులు మనుగడ సాగించడం అసాధ్యమని శాస్త్రవేత్తలు తెలిపారు.

గతంలో కొన్ని శాస్త్రీయ నమూనాలు, భూమిపై జీవరాశి మరో రెండు బిలియన్ సంవత్సరాల వరకు మనుగడ సాగిస్తుందని అంచనా వేశాయి. అయితే, ఈ నూతన అధ్యయనం ఆక్సిజన్ ఉత్పత్తి అంతమయ్యే సమయాన్ని మరింత ముందుకు తెచ్చింది. భూమిపై జీవరాశి అంతిమ వినాశం గురించి తెలిసినప్పటికీ, ఆక్సిజన్ క్షీణత ఎప్పుడు, ఎలా జరుగుతుందనే కచ్చితమైన వివరాలు ఇప్పటివరకు అస్పష్టంగానే ఉన్నాయని కజుమి ఒజాకి నొక్కిచెప్పారు. ఈ తాజా పరిశోధన, అధునాతన సూపర్ కంప్యూటర్ సిమ్యులేషన్ల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పిస్తోందని ఆయన వివరించారు.

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు..
# కడప జిల్లాలో తీవ్ర విషాదం

- 2 పేజి తరువాయి

ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి.దీంతో వెంటనే అధికారులకు సమచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

**ఓ బాలుడి ఏడుపు మరో బాలుడిని కాపాడింది..**

చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- 2 పేజి తరువాయి

తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## వైసీపీకి మరో భారీ షాక్.. కడప మేయర్ పదవి నుంచి తొలగింపు

- 2 పేజి తరువాయి

అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గాజాలో దారుణం వైమానిక దాడిలో
# 48 మంది పౌరుల మృతి

- 2 పేజి తరువాయి

మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం.

మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

## సింధూ జలాలపై కాళ్ల
# బేరానికి పాకిస్థాన్!

- 2 పేజి తరువాయి

ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది.సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది.అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- 2 పేజి తరువాయి

587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు,

పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఎఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

# ఐపీఎల్‌తో ప్రపంచ క్రికెట్ బిజీ బిజీ.. ఐసీసీ అవార్డు గెలుచుకున్న బంగ్లాదేశ్ ఆల్ రౌండర్




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ మెహిదీ హసన్ మీరాజ్ 2025 ఏప్రిల్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనకు గాను ఈ బంగ్లా ఆల్ రౌండర్ కు ఐసీసీ అవార్డు వరించింది. నామినీలుగా ఎంపికైన జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీ, న్యూజిలాండ్‌కు పేసర్ బెన్ సియర్స్‌లను ఓడించి ఈ అవార్డు గెలుచుకున్నాడు. మెహదీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకోవడం ఇదే తొలిసారి. బంగ్లాదేశ్ తరపున ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్ ఈ ఘనత సాధించిన మూడో క్రికెటర్.

"ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకోవడం అద్భుతమైన గౌరవం. 2016 ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికవడం నా కెరీర్ ప్రారంభంలో గొప్ప మలుపు. ఈ అవార్డు కూడా అంతే ప్రత్యేకమైనదిగా అనిపిస్తుంది. ఐసీసీ నుండి ఇలాంటి గుర్తింపు నా దేశం కోసం మరింత కష్టపడి, నిలకడ ప్రదర్శన ఇవ్వడానికి నన్ను ప్రేరేపిస్తుంది. నా సహచరులు, కోచ్‌లు, అభిమానులకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. ఈ అవార్డు వారందరికీ కూడా చెందుతుంది" అని మెహదీ హసన్ ఒక ప్రకటనలో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. జింబాబ్వే సిరీస్‌లో మీరాజ్ అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్, బౌలింగ్ లో రాణించి ఆల్ రౌండర్ గా అదరగొట్టాడు. టెస్ట్ సిరీస్‌లో 38.66 సగటుతో 116 పరుగులు చేయడమే కాకుండా 11.86 సగటుతో 15 వికెట్లు పడగొట్టాడు.సిల్హెట్‌లో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ మూడు వికెట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ.. మెహిదీ రెండు ఇన్నింగ్స్ ల్లో 10 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్ లో 52 పరుగులకు 5 వికెట్లు.. రెండో ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు.

చట్టోగ్రామ్‌లో జరిగిన రెండో టెస్టులో ఈ ఆల్ రౌండర్ మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టాడు. బ్యాటింగ్ లో 162 బంతుల్లో 104 పరుగులు చేసి టెస్ట్ క్రికెట్‌లో అతని రెండవ సెంచరీని నమోదు చేశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగులకు 5 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మహిళల విభాగంలో, స్కాట్లాండ్ కెప్టెన్ కాథరిన్ బ్రైస్ ఏప్రిల్ నెలలో ఐసీసీ మహిళా క్రీడాకారిణిగా ఎంపికైంది.

# కోహ్లితో ఆ కోరిక తీరనందుకు బాధగా ఉంది: ఆస్ట్రేలియా దిగ్గజ ఓపెనర్ ఎమోషనల్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి రిటైర్మెంట్ నిర్ణయం ప్రపంచ క్రికెట్ కు ఆశ్చర్యాని కలిగించింది. ఫిట్ నెస్.. ఫామ్.. అనుభవం ఇలా ఏ రకంగా చూసుకున్నా కోహ్లి టెస్ట్ క్రికెట్ లో కొనసాగడానికి అర్హుడు. విరాట్ కోహ్లి టెస్ట్ రిటైర్మెంట్ పై ప్రపంచ క్రికెట్ తో పాటు ఇతర రంగంలోని టాప్ క్రీడాకారులు స్పందించారు. కోహ్లి క్రికెట్ లో చూపించిన ప్రభావం గురించి గొప్పగా మాట్లాడారు. ఆస్ట్రేలియా దిగ్గజ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. కోహ్లి టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పడంతో ఈ మాజీ ఆసీస్ సంతృప్తికరంగా లేనట్టు కనిపిస్తోంది. "విరాట్ టెస్ట్ ఫార్మాట్ కు అద్భుతమైన రాయబారి. నేను చూసిన ఆటగాళ్లలో అతను అత్యంత కష్టపడి పనిచేసే స్వభావం కలవాడు. మేము ప్రత్యర్థి జట్ల కోసం ఆడుతూ ఉండవచ్చు కానీ నేను అతనిలో ఎప్పుడూ గౌరవించేది అతని వైఖరి, ఆత్మవిశ్వాసం. నన్ను అడిగితే నేను కనీసం ఒక్కసారైనా విరాట్‌తో ఒకే జట్టులో ఆడాలని అనుకున్నాను. అలా చేస్తే బాగుండేది. నా జీవితంలో ఒక ఆటగాడిగా కోహ్లితో కలిసి ఒక జట్టు తరపున ఆడలేకపోవడం నా నెరవేరని కోరికలలో ఒకటిగా మిగిలిపోతుంది" అని వార్నర్ రెవ్‌స్పోర్ట్జ్‌తో అన్నారు. దశాబ్దకాలంగా కోహ్లి, వార్నర్ ఐపీఎల్ లో

**ప్రత్యర్థులుగా ఆడినా.. కలిసి ఒకే జట్టు తరపున ఆడే అవకాశం ఇప్పటివరకూ రాలేదు.**

కోహ్లి రిటైర్మెంట్ వేడుకలు గ్రాండ్ గా జరగనున్నాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. ఫ్యాన్స్ కోహ్లికి టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత అతని ఓ రేంజ్ లో సెండ్ ఆఫ్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఫ్యాన్స్ ఒక సర్ ప్రైజ్ ప్లాన్



చేసినట్టు తెలుస్తుంది.కోహ్లి ఫ్యాన్స్ వైట్ జెర్సీలను ధరించి గ్రాండ్ గా నివాళులు ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ వైట్ జెర్సీ వెనక కోహ్లి నెంబర్ 18 ఉండబోతున్నట్టు సమాచారం. అదే జరిగితే చిన్నస్వామి స్టేడియం కోహ్లి నినాదాలతో దద్దరిల్లడం గ్యారంటీగా కనిపిస్తుంది.

ఐపీఎల్ 2025లో కోహ్లి 505 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో నాలుగో స్థానంలో నిలిచాడు. కోహ్లి టెస్ట్ కెరీర్ విషయానికి వస్తే ఇండియా తరపున 123 టెస్టులు ఆడి 9230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 ఫిఫ్టీలు ఉన్నాయి. 'టెస్ట్ క్రికెట్‌లో తొలిసారి బ్యాగీ బ్లూ (ఇండియా క్యాప్) పెట్టుకొని14 ఏండ్లు గడిచాయి.

# రికార్డ్ సృష్టించిన రవీంద్ర జడేజా

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. తాజాగా ఐసీసీ విడుదల చేసిన టెస్ట్ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ లో తొలి స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అదే సమయంలో సుదీర్ఘ కాలం పాటు అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆటగాడిగా రికార్డుకెక్కాడు. 1,151 రోజులుగా జడ్డూ ఈ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక, తాజా ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా (400 పాయింట్లు) తర్వాత రెండో స్థానంలో బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మీరాజ్ (327 పాయింట్లు) ఉంటే... దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో యన్సెన్ (294 పాయింట్లు) మూడో ర్యాంక్‌లో ఉన్నాడు. అలాగే ఆస్ట్రేలియాకు చెందిన పాట్ కమ్మిన్స్, బంగ్లాకు చెందిన షకీబ్ అల్ హసన్ టాప్-5 జాబితాలో ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, టాప్ 10లో ఉన్న ఏకైక భారత ఆల్ రౌండర్ జడేజానే.



ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న ప్లేయర్లు వీరే

రవీంద్ర జడేజా (భారతదేశం) - 400 పాయింట్లు
మెహదీ హసన్ మిరాజ్ (బంగ్లాదేశ్) - 327 పాయింట్లు
మార్కో యన్సెన్ (దక్షిణాఫ్రికా) - 294 పాయింట్లు
పాట్ కమ్మిన్స్ (ఆస్ట్రేలియా) - 271 పాయింట్లు
షకీబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) - 253 పాయింట్లు
జాసన్ హోల్డర్ (వెస్టిండీస్) - 249 పాయింట్లు
జో రూట్ (ఇంగ్లాండ్) - 247 పాయింట్లు
గస్ అట్కిన్సన్ (ఇంగ్లాండ్) - 240 పాయింట్లు
బెన్ స్టోక్స్ (ఇంగ్లాండ్) - 235 పాయింట్లు
క్రిస్ వోక్స్ (ఇంగ్లాండ్) - 225 పాయింట్లు



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది

# కార్తీ లైనప్ లో అన్ని సీక్వెల్సా?

ప్రస్తుతం ఇండియన్ సినిమాలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఒక సినిమాను స్టార్ట్ చేయడం ఆ తర్వాత లెంగ్త్ ఎక్కువైందని దాన్ని రెండు భాగాలుగా చేయడం ఫ్యాషనైపోయింది. ఇలా చేయడం వల్ల నిర్మాతలకు కూడా బిజినెస్ జరుగుతుండటంతో వారు కూడా సీక్వెల్స్ కు సై అంటున్నారు.ఈ నేపథ్యంలో ముందు సినిమా హిట్ అయితే సీక్వెల్ కు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ ఉంటుంది. అదే ఫస్ట్ భాగమే ఆడియన్స్ ను మెప్పించలేకపోతే వాటికి సీక్వెల్స్ చేయడం ఎందుకులే అని లైట్ తీసుకుంటున్నారు. ప్రస్తుతం పలు ఇండస్ట్రీల నుంచి ఎన్నో సినిమాలకు సీక్వెల్స్ అనౌన్స్ చేశారు. అయితే వాటిలో ఎక్కువ సీక్వెల్స్ మాత్రం తమిళ హీరో కార్తీ అకౌంట్ లోనే ఉన్నాయి.



కార్తీకి తమిళంతో పాటూ తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉంది. ప్రతీ సినిమాకూ తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడంతో పాటూ తెలుగులో మాట్లాడుతూ ఆడియన్స్ ను మెప్పించే కార్తీకి టాలీవుడ్ లో ఓ సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ప్రస్తుతం కార్తీ పలు సినిమాలతో బిజీగా ఉంటూ చేతిలోని సినిమాలను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని చూస్తున్నాడు.ఇండియన్ సినిమాలో రానున్న ఎక్కువ సీక్వెల్స్ కార్తీ నుంచే రానున్నాయనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం కార్తీ సర్దార్ సినిమాకు సీక్వెల్ గా సర్దార్2 చేస్తున్న సంగతి తెలిసిందే. దాంతో పాటూ అతని లైనప్ లో ఖైదీ2 కూడా ఉంది. వీటితో పాటూ ఖాకీకి సీక్వెల్ కూడా రానుందంటున్నారు. యుగానికి ఒక్కడు సీక్వెల్ లో కూడా కార్తీ నటించే అవకాశముందంటున్నారు. అన్నీ బావుండి కంగువా2 తెరకెక్కితే అందులో కార్తీ ఉంటాడని స్పెషల్ గా చెప్పే పన్లేదు. కానీ కంగువ సినిమా భారీ డిజాస్టర్ అయిన నేపథ్యంలో కంగువ2 ఉండే ఛాన్స్ లేదు. వీటతో పాటూ రీసెంట్ గా హిట్3 క్లైమాక్స్ లో కనిపించి హిట్4లో తానే హీరో అని చెప్పకనే చెప్పాడు కార్తీ. సో మొత్తానికి కార్తీ లైనప్ లో ఎక్కువగా సీక్వెల్సే ఉన్నాయని చెప్పొచ్చు.



ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com